

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి మహాకుంభాభిషేకంలో వీపీఆర్ దంపతులు : ధ్వజస్తంభ పున:స్థాపనకు వీపీఆర్ దంపతుల విరాళం



**నెల్లూరు, జులై 31, ప్రభాతవార్త –వైద్యం** నెల్లూరు రూరల్ పరిధిలో వెలసిన శక్తి స్వరూపిణి, శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయ ధ్వస్తంభ పున:స్థాపన మహాకుంభాభిషేక మహోత్సవంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ధ్వజస్తంభ స్థాపనకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు విరాళం అందజేశారు. ఈ నేపథ్యంలో గురువారం ధ్వజస్తంభ స్థాపన నవగ్రహ మండప నిర్మాణం మహాకుంభాభిషేకం సందర్భంగా ఉదయం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగంలో పాల్గొన్నారు. అమ్మవారి ఆలయ శిఖరంపై ఎక్కి కుంభాభిషేకం జరిగే ప్రాంతాన్ని దర్శించుకున్నారు. నూతనంగా నిర్మించిన నవగ్రహ మండపాన్ని పరిశీలించి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ శక్తి స్వరూపిణి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ ధ్వస్తంభం, నవగ్రహ మండప పున:స్థాపన, కుంభాభిషేక మహోత్సవానికి వచ్చిన భక్తులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారు శక్తి స్వరూపిణి అని, కోర్కెలు తీర్చే కల్పవల్లి అని చెప్పారు. ఈ పవిత్రమైన రోజు ప్రతి భక్తునికి అమ్మవారి అనుగ్రహం, దయ కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అమ్మవారిని దర్శించుకుంటే మనకు కేవలం ఆశీస్సులు మాత్రమే కాదు.. మంచి బుద్దిని అమ్మవారు ప్రసాదిస్తారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న సీఎం చంద్రబాబుకి, లోకేష్‌కి, పవన్ కళ్యాణ్‌కి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జూలై 31, ప్రభాతవార్త** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 13287క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయం లో 32.760 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350 ఎస్ఎఫ్‌సికి 320, పెన్నా డెల్టాకు2750, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 92.339 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది

సూపర్ సిక్స్‌లపేరుతో చంద్రబాబు ప్రజలను వెన్ను పోటు పొడిచాడు
ప్రతిపక్ష నాయకుడ్ని చూసి బయపడుతున్న చంద్రబాబు
ప్రెస్‌మీట్‌లు పెడితే కేసులు నమోదా!
ప్రతి నియోజకర్గంలో బెల్ట్‌షాపులు, ఎమ్మెల్యే లకు ముడుపులు
ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి విమర్శ





**నెల్లూరు జులై 31 ప్రభాతవార్త** ప్రజలు ప్రతిపక్షనేతను కలవ కుండా రోడ్లు అడ్డంగా తొవ్వించిన నాయకుడు చంద్రబాబునాయుడు అని ప్రతిపక్షనేత ,మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంట్లో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుందని విమర్శించారు. నేను వస్తున్నానని 2 వేల మంది పోలీసుల్ని మోహరించారు. డిఐజి కూడా నెల్లూరులో తిష్ట వేయడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ప్రతిపక్షనేతను చూస్తే ఎందుకయ్యా నీకంత భయం అని ఎద్దేవ చేశారు.

❖ సూపర్ సిక్స్‌లపేరుతో చంద్రబాబునాయుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. వైసిపి నేతలందర్ని అక్రమ కేసులు పెట్టి జైళ్ళకు పంపిస్తున్నారని ఈ దుర్మార్గపు పాలన ఎంతో కాలం కొనసాగదని ఆయన విమర్శించారు.

❖ కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై 14 కేసులు,మిధున్‌రెడ్డి అరెస్టు, వల్లభనేని వంశీ అరెస్టు,పెర్నేనినాని, ఆయన సతీమణిని కూడా అరెస్టు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొడుకును అరెస్టు చేయించాడు, చిన్నతనంలో జరిగిన సంఘటనను గుర్తు పెట్టుకొని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపైన కక్ష సాధిస్తున్నాడు. పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారు. నాడునేడు పనులు ఆగిపోయాయి. గోరుముద్ద ఆగిపోయింది. ఇంగ్లీ మీడియం ఎత్తివేశారు. ఆరోగ్య శ్రీ సేవలకు బకాయిలు చెల్లించుకుండా చంద్రబాబునాయు డు దానిని గాలికి వదిలి వేశాడు. రైతులకు ఏరైతుకు కూడా పంటకు గిట్టుబాధర లేదు. రైతు భరోసాని చంద్రబాబునాయుడు కూని చేశారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ దిగజారిపోయింది. రెడ్‌బుక్ రాజ్యంగం రాష్ట్రంలో పరిపాలన సాగుతోంది.

❖ ప్రజల గొంతు నొక్కేందుకే రెడ్ రాజ్యాంగం. ప్రసన్న ఆరు సార్లు ఎమ్మెల్యే ఇంటికి వచ్చి వారి ఇంటిని ద్వంసం చేసి, 83 సంవత్సరాల ప్రసనన్న అమ్మను బెదిరించారు.ఆ సమయంలో ప్రసనన్న ఉండి ఉంటే ఆయనను చంపి వేసి వుండేవారు. టిడిపి ఎమ్మెల్యేలు ఎంత దిగజారిపోయారు .మాజీ ఎమ్మెల్యే రోజమ్మను ఎంత దిగజారుడు మాటలు మాట్లాడారు అది తప్పుకాది అని ప్రశ్నిస్తున్నా. జడ్‌పిటిసి హారికమ్మ కారు ఆపి తెలుగుదేశం కార్యకర్తలు దాడిచేసి ఇష్టానుసారంగా మాట్లాడారు. మేము కూడా ఇలాంటివి చేస్తే రాజ్యాంగం బ్రతుకు తుందా అని ఆయన ప్రశ్నించారు. స్టేట్‌మింట్లు నచ్చకపోతే మనుషుల్ని చంపేందుకు ప్రయత్నించడం అటవిక సాంప్రదాయం కాదాఅని ప్రశ్నించారు.

❖ కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై 14 కేసులు పెట్టారు. వాళ్ళ బిడ్డలు బాధపడరా అని ప్రశ్నించారు. 64 రోజులు నుండి జైలులో పెట్టారు. ప్రెస్‌మీట్ క్లిపింగ్ పెట్టి పార్వడ్ చేసినందుకు మాజీ మంత్రి కాకాణిని జైలుకు. ఇసుక ఎక్కడ ఉచితంగా ఇస్తున్నారు అని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం కూని చేశారు.

❖ వెంకటాచలం మాజీ జడ్‌పిటిసి శేషయ్యను అక్రమంగా కేసు పెడితే దానిని నిరసిస్తు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడితే దానికి కేసుపెట్టారు. కావలి నియోజకవర్గంలో మాకార్యకర్తలపై దాడి చేస్తే దానిని ప్రశ్నించినందుకు కేసు నమోదు.

❖ 2024 ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమీషన్ నడుస్తున్న సమయంలో లిక్కర్ పంచుతున్నారని కేసు పెట్టారు.

❖ చంద్రబాబు ప్రభుత్వం కేసు పెట్టింది. ప్రస్తుతం దానిని ఇప్పుడు కాకాణి పై కేసు పెట్టారు. ఎ1,ఎ2,ఎ3కి బెయిల్ ఇచ్చి ఎ4 కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఎందుకు బైలు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు కి నరనరాన శ్యాడిజం ఉంది. మా ఎంపిగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ఉన్నప్పుడు ఆయన సంతకం పోర్జరీ చేశారని కేసు పెట్టాం. చవ్వా చంద్రబాబునాయుడు అనే వ్యక్తి పోర్జరీ చేశారు. ఆ కేసులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి పైన కేసు పెట్టడం ఎమిటని ఆయన ప్రశ్నించారు. వందకోట్లు పెట్టి ఇల్లు కట్టాడని కేసు పెట్టారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. లిక్కర్ మాఫీయా చేశారు. ప్రతి నియోజకవర్గంలో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా ఉన్నాయి. జిల్లాలో సిలికామైన్స్,క్వాడ్జిలో లోకేష్‌కి ముడుపులు, ప్రతి నియోజకర్గంలో విచ్చలవిడిగా పేకాట క్లబ్‌లు, పోలీసులు, ఎమ్మెల్యేలు భాగస్వామ్యంతో పంపకాలు, అవినీతి ప్రశ్నిస్తే అరెస్టు ఇదా ప్రభుత్వం అని జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు.

❖ మూడు సంవత్సరాలు అయి పోయిన తరువాత మా ప్రభుత్వమే వస్తుంది. చంద్రబాబునాయుడు మీరు వేసిన విత్తనమే రాబోయే రోజులలో వృక్షం అవుతుంది. రేపు జరగబోయే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి వస్తుంది. ప్రతి అధికారికి చెబుతున్నా సప్తసముద్రాల అవతల ఉన్నా మిమ్మల్ని పిలిపించి చట్టం ముందు నిలబెట్టి శిక్ష పడేలా చేస్తాం. వైసిపినాయకులు మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్, ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఆనం విజయ్‌కుమాం రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి,కాకాణి పూజిత, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

- అడుగడుగన నాయకుల్ని కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు
- పోలీసుల వైఖర్ని నిరసిస్తు ఆందోళన చేసిన మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి
- అడుగడున జగన్‌కి జేజేలు పలికిన ప్రజలు
- బారికేడ్లను సైతం తోసుకొని జగన్‌ని చూసేందుకు వచ్చిన అభిమానులు
- సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపట్ట యువత,మహిళలు

## ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జగన్

- బావోద్వాగానికి గురైన ప్రసన్నకుమార్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మమ్మ
- నేనున్నాను అంటు నల్లపరెడ్డికి భరోసా ఇచ్చిన జగన్





**నెల్లూరు జులై 31 ప్రభాతవార్త** మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తల్లి,దివంగత నేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి సతీమణి శ్రీలక్ష్మమ్మను మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. శ్రీలక్ష్మమ్మను మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కౌగిలించుకొని భావోద్వేగానికి గురైయ్యారు. అలాగే జగన్‌మోహన్‌రెడ్డిని ప్రసన్నకుమార్‌రెడ్డిని, రాజేంద్రకుమార్‌రెడ్డిని కౌగిలించుకొని ఓదార్చారు. ఇంటిపై జరిగిన దాడిని గురించి పూర్తి స్దాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

❖ నల్లపరెడ్డి రజిత్ కుమార్‌రెడ్డిని, నల్లపరెడ్డి గీతమ్మను, నల్లపరెడ్డి కుటుంబసభ్యులందర్ని జగన్‌మోహన్‌రెడ్డి పలకరించారు. అందరికి నేనున్నాను అంటు భరోసా ఇచ్చారు.



## రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తాను

- అన్నదాతలు ధాన్యం ఆరబెట్టుకునే కళ్లలా ఏర్పాటుకు కృషి చేస్తా
- వ్యవసాయ సహకార సంఘాలకు ఆదర్శంగా నిలిచింది
- పడుగుపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం
- వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం రైతులకు ఎంతో ప్రయోజనకరం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, జులై 31, ప్రభాతవార్త** కోవూరు మండలం ఇనుమడుగు సెంటర్లో పడుగుపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం 25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పడుగుపాడు సొసైటీ గౌడాన్స్ ప్రహరీ గోడ నిర్మాణానికి వేమిరెడ్డి దంపతులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పడుగుపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘ కార్యలాపాలను స్ఫూర్తిగా తీసుకొని కోవూరు నియోజకవర్గంలోని వ్యవసాయ సహకార సొసైటీలు పని చేయాలని కోరారు. 2010కి పూర్వం రైతులకు కేవలం 1 కోటి 50 లక్షల రూపాయల రుణాలు అందచేసే సామర్థం వున్న పడుగుపాడు సొసైటి నేడు 30 కోట్ల రుణాలు యిచ్చే స్థాయికి అభివృద్ధి చేయడంలో సోదరులు పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి కృషిని ఆమె కొనియాడారు. కో ఆపరేటివ్ ఫర్టిలైజర్ షాపు నిర్వహణ ద్వారా నాణ్యమైన ఫెర్టిలైజర్స్ ప్రభుత్వ ధరలకు విక్రయిస్తూ 2024 25 సంవత్సరంలో 1 కోటి 12 లక్షల వ్యాపార లావాదేవీలు నిర్వహించి రైతులకు అండగా నిలుస్తున్న పడుగుపాడు సొసైటి ఆధికారులను ఆమె కొనియాడారు. గత సీజన్లో ధాన్య సేకరణ సందర్భంగా ఎదురైన ప్రతిబంధకాలు అధిగమించి ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆమె సూచించారు. కోవూరు మండలంలో 8 వేల 595 టన్నులకు పైగా ధాన్య సేకరణ చేసి రైతులకు అండగా నిలిచిన పడుగుపాడు సహకార సంఘ అధికారులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అభినందించారు. వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోలు బంక్ ఏర్పాటు చేయడం బహుశా జిల్లాలో ఇదే మొదటిదని హెచ్‌పిసిఎల్ భాగస్వామ్యంతో 1 కోటి రూపాయాలతో పడుగుపాడు అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటి ఇనుమడుగులో పెట్రోల్ బంకు నిర్వహించడం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా వుంటుందన్నారు. 25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సొసైటి గొడౌన్ ప్రహరీ గోడ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన జరుపుకోవడం చాల సంతోషాగా వుందన్నారు. పడుగుపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘ కార్యలాపాలను స్ఫూర్తిగా తీసుకొని కోవూరు నియోజకవర్గంలోని వ్యవసాయ సహకార సొసైటీలు రైతులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డిలతో పాటు జిల్లా వ్యవసాయ సహకార సంఘ అధికారులు పాల్గొన్నారు.



## మహిళలను కించపరిచే వ్యక్తులను పరామర్శిస్తూ ఏం సందేశం ఇస్తున్నారు జగన్?

జగన్మోహన్ రెడ్డి సైంధవుడిలా రాష్టాభివృద్ధిని అడ్డుకుంటుంటే అనిల్, ప్రసన్న నెల్లూరు జిల్లా పాలిట సైంధవులయ్యారు
తల్లిని, చెల్లిని వేధించడం వైసిపి సంస్కృతిలో భాగం
జగన్మోహన్ రెడ్డి జైలు యాత్రలు చూసి ప్రజలు అస్యహించుకుంటున్నారు
తప్పు చేసిన వాళ్లను సమర్థించడం నాయకుడి లక్షణం కాదు
ప్రసన్నను పరామర్శించి జగన్ తన స్థాయి దిగజార్చుకున్నారు
500 కోట్లతో ఫ్యాక్టరీ పెట్టి గ్రామీణ యువతకు ఉపాధి కల్పించాలన్న విపిఆర్ ఆశయానికి కొందరు నీచులు తూట్లు పొడిచారు
అనిల్, ప్రసన్న లాంటి వాళ్ల వల్లే జిల్లాలో వైసిపి తుడిచి పెట్టుకుపోయింది.
చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసిపి నేతలు టిడిపి వైపు క్యూ కడుతున్నారు



**కోవూరు, జూలై 30, ప్రభాతవార్త :** ప్రసన్న లాంటి విలువలు లేని నాయకులను సమర్థిస్తున్న జగన్మోహన్ మోహన్ రెడ్డి తీరు చూస్తుంటే మరో 30 ఏళ్ళ పాటు వైసిపి అధికారం లోనికి వచ్చే అవకాశమే లేదన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . నెల్లూరు నగరం మాగుంట లే ఔట్ లోని ఆమె నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పై నిప్పులు చెరి. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి నిజాయతీగా వ్యాపారాలు చేసే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని విమర్శిస్తావా అంటూ సూటిగా ప్రశ్నించారు. మహిళలను కించపరుస్తూ సంస్కార రహిత వాఖ్యలు చేసిన ప్రసన్నలాంటి వారిని పరామర్శించి సమాజానికి ఏం సందేశమిస్తున్నారని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. తీర్థయాత్రలు చూసాం, జైత్రయాత్రలు, విజయయాత్రలు చూసాం, దండయాత్రలు, ఓదార్పు యాత్రలు లాంటివి కూడా చూసాం ఈ జైలు యాత్రాలేంటని ఆమె జగన్ పై ఛలోక్తులు విసిరారు.

❖ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురించి తెలిసి కూడా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి విపిఆర్ ని విమర్శించడం భావ్యమా అంటూ నిలదీశారు. శాంతి భద్రతలు కాపాడే పోలీసులను అనవసరంగా ఆడి పోసుకుంటున్నారని కుటుంబాలకు దూరంగా నిద్రాహారాలు విధులు నిర్వహించే పోలీసుల పట్ల ఆమె సానుభూతి ప్రకటించారు. అనిల్, ప్రసన్న లాంటి అచ్చోసిన ఆంబోతుల వల్లే జిల్లాలో వైసిపి తుడిచి పెట్టుకుపోయిందన్నారు. ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా వైసిపి నేతల బుద్ధి మారడం లేదన్నారు. మహిళల పట్ల కనీస మర్యాద పాటించని ప్రసన్న లాంటి వారి వల్ల మహిళలు రాజకీయాలలోకి రావాలంటేనే భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరి చేసుకుంటూ ఎంతో కష్టపడి సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషి చేస్తుంటే వైసిపి నేతలు పారిశ్రామిక వేత్తలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్టాభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుపడుతుంటే నెల్లూరు జిల్లా పాలిట అనిల్, ప్రసన్న సైంధవుల్లా మారారని వైసిపి నేతలపై నిప్పులు చెరి. ప్రసన్నను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మీ తల్లో, చెల్లో , ఆవిడో రాజకీయాల్లోకొచ్చి వాళ్లపై ప్రత్యర్థులు నీలా నోరుపారేసుకుంటే నూ ఊరుకుంటావా అంటూ తన ఆవేదన వెళ్లగక్కారు.

# జిల్లాలో 1,86,368 మంది రైతులకు అన్నదాత సుఖీభవ

- పీఎం కిసాన్ ఈనెల 2న రైతుల ఖాతాలకు నగదు జమ చేయనున్న సీఎం
- జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, జూలై 31, ప్రభాతవార్త** జిల్లాలో 1,86,368 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద నిధులను ఈనెల 2వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం వారు మూడు విడుతలలో మే నెల, అక్టోబర్ నెల, జనవరి నుంచి నెలలో పిఎం కిసాన్ పథకం (కేంద్ర ప్రభుత్వం బడ్జెట్) నుండి 2000 చొప్పున 6000 రూపాయలు, అన్నదాత సుఖీభవ పథకం (రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి రూ.5000, 5000, 4000 చొప్పున 14000 మొత్తం 20వేల రూపాయలు ఒక రైతు కుటుంబానికి సంవత్సరానికి మూడు విడతలలో జమ చేయడం జరుగుతుంది. అదే విధంగా కౌలు రైతు ధ్రువీకరణ పత్రం గల భూమిలేని కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచే పదివేల రూపాయలు చొప్పున రెండు విడుతలుగా అక్టోబర్, జనవరి నెలలో 20వేలు రూపాయలు జమ చేయబడతాయి. దీని ప్రకారము ఆగస్టు 2వ తేదీ మొదటి విడత పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ 2025 - 26 నిధుల విడుదలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ కేవైసీ పూర్తి చేసుకుని ఎన్పీసీఐ లింక్ కలిగి ఉన్న 1,86,368 రైతు కుటుంబాలు నెల్లూరు జిల్లా నుండి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 2025 - 26 సంవత్సరానికి గాను మొదటి విడత 5000 రూపాయలు పొందబోతున్నారు. అదేవిధంగా పిఎం కిసాన్ పథకానికి 20వ ఇన్స్టాల్మెంట్‌కి గాను నెల్లూరు జిల్లా నందు 1,68,000 రైతు కుటుంబాలు 2000 రూపాయలు చొప్పున నగదును పొందబోతున్నాయి. పీఎం కిసాన్ పథకం కింద 2000, అన్నదాత సుఖీభవ పథకం కింద 5000, రూ. వెరసి 7000 ఎన్పీసీఐ లింక్ కాబడిన అర్హులైన రైతుల ఖాతాలలో ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెం నుంచి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల ఖాతాల్లో జమ చేస్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి విడతలో అర్హత పొందలేని రైతులు వారి అనర్హత కారణాన్ని సరిచేసుకుని ఉన్నట్లయితే రెండవ విడత లోపు ఆర్ఎస్‌కె ఇన్చార్జిల ద్వారా అన్నదాత సుఖీభవ సైట్లో నమోదు చేస్తారని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మీ అనర్హత కారణాలు వెబ్లాండ్‌కి సంబంధించినవి అయితే తాసిల్దార్ కార్యాలయంలో, కుటుంబ సర్వేకు సంబంధించినవి అయితే సచివాలయంలో, ఎన్పీసీఐకి సంబంధించినవి అయితే బ్యాంకులో సరిచేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్హత గల ప్రతి ఒక్క రైతుకి అన్నదాత సుఖీభవ నిధులను జమ చేస్తామని కలెక్టర్ తెలిపారు.

## పేదరిక నిర్మూలనకు “పి 4“ లో భాగస్వాములు కండి

### కమిషనర్ వై.ఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్,జులై 31 ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో భాగంగా పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్ ) కార్యక్రమంలో అభివృద్ధి చెందిన కుటుంబాలు భాగస్వాములై ఆపన్నులకు సహాయ సహకారాలు అందించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆకాంక్షించారు. పి 4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శి బాధ్యతలను స్వీకరిస్తూ నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు ఎస్.కె ఖాసిం, ఏ.వి సుబ్బారావులు చెరో మూడు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని ఆయా కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో గురువారం వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వివిధ రూపాల్లో సహాయం అందించనున్న మార్గదర్శికి, బంగారు కుటుంబానికి మధ్య ప్రభుత్వం సంధానకర్తగా నిలిచి చిన్న వ్యాపారాలకు ఆర్థిక చేయూత, విద్యార్థులకు కెరియర్ కౌన్సిలింగ్, ప్రొఫెషనల్ నెట్వర్క్ లకు అనుసంధానం చేయడం, సాంకేతిక అక్షరాస్యత కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, సూక్ష్మ సాగునీటి పారుదలను అందించడం, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం, విద్యార్థులకు స్కాలర్షిప్ కల్పించడం, వైద్య చికిత్సలకు నిధులు సమకూర్చడం, అనాధాశ్రమాలకు అభ్యాస సాధనాలను సమకూర్చడం తదితర కార్యక్రమాలను నిర్వహించనుందని ప్రకటించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి చెందిన కుటుంబాలు మార్గదర్శకులుగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాల భవిష్యత్తును తీర్చిదిద్దాలని కమిషనర్ ఆకాంక్షించారు.



## టైపిస్టు కండే వెంకటరమణయ్యకు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి

**నెల్లూరు అగ్రికల్చర్, జులై 31, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న కండే వెంకట రమణయ్య సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. మూడేళ్ల పాటు నెల్లూరు రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టుగా ఆయన అమూల్యమైన సేవలందించారు. అందరి మన్ననలు పొందారు. 2022 నుంచి 2025 జులై 31వరకు ఆయన టైపిస్టుగా సేవలందించారు. ప్రస్తుతం పదోన్నతిపై సీనియర్ అసిస్టెంట్‌గా టీపీ గూడూరు ఎంపీడీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు. పదోన్నతిపై వెళ్తున్న ఆయనను కార్యాలయ సిబ్బంది, అధికారులు అభినందించారు. కాగా ఇదే కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కే.పౌలు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. మూడేళ్లుగా ఆయన నెల్లూరు రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో సేవలందించారు.

## రెండు బైకులు ఢీ ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు



**తోటపల్లిగూడూరు, జులై 31, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని మహాలక్ష్మీపురం సమీపంలో గురువారం సాయంత్రం మహాలక్ష్మీపురం నుంచి తోటపల్లిగూడూరు వెళ్లే రోడ్డులో రెండు బైకులు అధిక వేగంగా వస్తూ ఢీ కొన్నాయి. కోడూరు నుంచి మహాలక్ష్మీపురం వైపు బైక్‌పై వస్తున్న గణేష్ అను వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. మహాలక్ష్మీపురం వైపు నుంచి కోడూరు వైపు వెళ్తున్న బైక్ గాయపడిన గణేష్ బైకులు ఢీ కొట్టి ఆగకుండా వెళ్లిపోయారు. స్థానికు లు ఆ దారిలో వెళ్తూ రోడ్డుపై పడి ఉన్న గణేష్‌ని గమనించి 108కు సమాచారం అందించారు. 108 వాహనంలో నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన గణేష్ కోడూరు పంచాయతీలోని పీడీ కండ్రిగ గిరిజన కాలనీకి చెందిన వ్యక్తిగా స్థానికులు తెలిపారు.

### నూతన మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు



**ఉదయగిరి, జులై 31, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు సర్దుబాటులో భాగంగా జరిగిన బదిలీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆత్మకూరు నందు గణిత విషయ ఉపాధ్యాయునిగా పని చేయుచున్న టి.వెంకటేశ్వర్లుని ఉదయగిరి మండల విద్యాశాఖాధికారిగా ఆర్జెడి నియమించడం జరిగింది. ఈ రోజు ఉదయగిరి మండల నూతన విద్యాశాఖ అధికారిగా టి.వెంకటేశ్వర్లు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టు తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎస్టీ హుసేని ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది.

## కంచెలు నిప్పు పెట్టిన దండగులు



**ఉదయగిరి, జులై 31, ప్రభాతవార్త :** ఉదయగిరిలోని గండిపాలెం రోడ్డులో ఉన్న డాక్టర్ హజరత్ కుమార్‌కు సంబంధించిన వ్యవసాయ పొలం కంచెకు గుర్తు తెలియని దండగులు బుధవారం రాత్రి నిప్పు పెట్టారు. గంగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు సమాచారం అందించడంతో వెంటనే అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే పూర్తిగా కంచె మొత్తం కాలిపోయింది. గతం నుంచి కూడా ఈ పొలం చుట్టూ వివాదాలు నడుస్తున్న క్రమంలో డాక్టర్ హజరత్ కుమార్ తదితరులు చుట్టూ తిరుగుతూ వివాదాలను ఎదుర్కొంటున్నారు. పొలానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తుల ద్వారా బెదిరింపులు ఎదురవుతున్నప్పటికి తన పొలాన్ని సాధించుకునే క్రమంలో ముందుకెళ్లి పొలం చదును చేసి ప్రకృతి వ్యవసాయంతో పాటు గోశాల ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్న క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. తమ పొలానికి అక్రమంగా 1 బి అడంగల్ మార్చారని గ్రామ కార్యదర్శి సర్వేయర్లు తమకు సహకరించడం లేదని తమకు వినజమైన ధృవపత్రాలు అందించి తహశీల్దార్ కార్యాలయం సహకరించాలని అలాగే పోలీసులు కూడా తన రక్షణ కల్పించాలని డాక్టర్ కోరుతున్నారు.

## చుండి బైపాస్ ప్రారంభమైంది



**నెల్లూరు రూరల్, జులై 31, ప్రభాతవార్త :** జాతీయ రహదారి 167 -బి పై చుండి బైపాస్‌ను ప్రారంభించినట్లు కేంద్ర జాతీయ రహదారుల శాఖమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు అడిగిన ప్రశ్నలకు ఆయన గురువారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. చుండి రహదారి ప్రారంభ తేదీ, పూర్తి చేయాల్సిన తేదీ వివరాలు ఆరా తీశారు. వీటిని కేంద్రమంత్రి స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలోని చుండి బైపాస్‌ను ఎన్‌హెచ్ 167బిలోని మాలకొండ నుంచి సింగరాయకొండ సెక్షన్‌కు పునరావాసం, అప్‌గ్రేడ్ ప్రాజెక్టులో భాగంగా మంజూరు చేశారని వివరించారు. ఈ ప్రాజెక్ట్ 24.02.2023న ప్రారంభం కాగా షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 2024 నాటికి పూర్తి కావాల్సి ఉందన్నారు. అయితే 13.02.2025 నాటికి చుండి బైపాస్ పని పూర్తయినట్లు కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం బైపాస్‌ను ట్రాఫిక్‌కు ఓపెన్ చేసినట్లు పేర్కొన్నారు.

## ఆత్మకూరులో మెగా జాబ్‌మేళా నేడే
## - హాజరు కానున్న జాతీయస్థాయి కంపెనీలు

**ఆత్మకూరు, జులై31, ప్రభాతవార్త :** మెట్టప్రాంత యువత ఉజ్వల్ భవిష్యత్ కోసం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో మెగా జాబ్‌మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం ఉదయం 10గంటలకు ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్‌మేళాను రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించనున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి, పలువురు ప్రముఖులు , అధికారులు పాల్గొంటారన్నారు. ఆగస్ట్ 1,2 తేదీల్లో రెండు రోజులపాటు జరగనున్న ఈ జాబ్‌మేళాలో తొలిరోజు అభ్యర్థుల అర్హతల మేరకు స్పాట్‌లో నియామక పత్రాలను ఆయా కంపెనీలు అందజేస్తాయన్నారు. సుమారు వంద వరకు రాష్ట్ర జాతీయ స్థాయి కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొననున్నాయి . ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా జాబ్‌మేళాకు హాజరుతున్నాయని, ఇప్పటికే మంత్రి ఆనం రామనారాయణరెడ్డిసూచనల మేరకు ఆత్మకూరు ఆర్‌డిఓ పావని, అధికారులు ఆత్మకూరు సమీపంలోని ఐటిఐ , పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యను పూర్తిచేసుకొని ఖాళీగా ఉన్న అభ్యర్థుల జాబితాను తయారు చేసి వారందరూ జాబ్‌మేళాకు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా జాబ్‌మేళాకఉ హాజరయ్యేలా చర్యలు చేపట్టారు. జాబ్‌మేళా ఏర్పాట్లపై పలుమార్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులతో సమీక్షలు నిర్వహించి అన్నీ తానై ఏర్పాట్లను చకచక పూర్తిచేసేలా దిశనిర్దేశం చేశారు. జాబ్‌మేళాకు హాజరయ్యే వారికి రవాణా సౌకర్యాలతోపాటు అన్ని సదుపాయాలు సమకూర్చారు. ఒక్క ఆత్మకూరు నియోజకవర్గమే కాకుండా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

## ఎపిఐఐసి పార్కుకు భూసేకరణ



కలిగిరి, జూన్31, ప్రభాతవార్త; ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఎపిఐఐసి ఇండ్రస్ట్రియల్ పార్కుకు బూసేకరణ నిమిత్తం అధికారులు గ్రామ సభను ఏర్పాటు చేశారు.కలిగిరి మండలం పెద్దకొండూరులో పార్కు భూముల విషయమై ప్రభుత్వం తరపున కలిగిరి మండలఇన్చార్జీ తాసిల్దారు గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసర్పంచి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇక్కడ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూమూలను తీసుకోవలసి ఉంటుందని దీనికి నాయకులు సహకరించాలని రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

I, SYED MAHABUNNISA BEGUM W/o SYED MOHAMMAD HASSANMOHIDDIN Resident at 22/339, Dycus road, Big Bazar, Nellore Dist A.P-524001,inform that my Husband name as been changed from SYED HASSAN MOHIDDIN (Old Name) To SYED MOHAMMAD HASSANMOHIDDIN (New Name) affidavit dt 28/07/2025 (Ro.No.16571)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# కాకాణితో జైలులో మాజీ సీఎం జగన్ ములాఖత్

- పోలీస్ ఆంక్షలు నడుమ నగరంలో జగన్ పర్యటన - దారి పొడవునా జన నీరాజనం



**నెల్లూరు క్రైమ్, జులై 31, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కేంద్ర తారాగారంలో ఉన్న మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డిని గురువారం మూలాఖత్ ద్వారా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలుసుకున్నారు. ఉదయం 10.40కు కారాగార సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు జగన్ హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో జైలు వద్దకు చేరుకుని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తిలతో కలిసి కాకాణిని కలిశారు. ఆ సమయంలో కాకాణి కుమార్తె పూజిత కూడా జైలు వద్ద ఉన్నప్పటికీ ముగ్గురికి మాత్రమే లోపలికి అనుమతి ఇవ్వడంతో ఆమె బయటే ఉండిపోయారు. సుమారు 20 నిమిషాలు పైగా ఆయన మాజీ మంత్రి కాకాణితో భేటీ అయ్యారు. అంతకు ముందు పోలీసుల అనుమతి కలిగిన జిల్లాకు చెందిన సీనియర్ వైసీపీ నేతలు హెలిప్యాడు వద్ద జగన్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తన వాహనంలో జగన్‌కు స్వాగతం పలికేందుకు హెలిపాడు వద్దకు చేరుకుంటున్న సమయంలో అక్కడ ఉన్న పోలీసులు కారు తనిఖీ చేసి ముందస్తు అనుమతి ఉన్న వారిని మాత్రమే హెలిప్యాడ్ వద్దకు పంపగలమని చెప్పగా, వారికి సమాధానం ఇవ్వకుండా అనిల్ కుమార్ కారుని అక్కడి నుంచి వేగంగా హెలిప్యాడ్ వద్దకు తీసుకెళ్లిపోయారు.

### దారి పొడవునా జననీరాజనం

కాకాణి గోవర్ధన్ రెడ్డిని కలిసి ఎందుకు జిల్లా జైలు వద్దకు వచ్చిన జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు వైసిపి కార్యకర్తలు భారీ ఎత్తున అక్కడికి చేరుకునే ప్రయత్నం చేశారు. అయితే పోలీస్ అధికారులు ఎక్కడికి అక్కడే బారికేడ్లు, ఫెన్సింగులు, రోప్ పార్టీలతో జైలు వైపు వెళ్లే దారులన్నీ మూసి వేయడంతో జైలు వద్దకు చేరుకోలేకపోయారు. అయితే జైలు బయట నుండి జగన్ కాన్వాయ్ బయలుదేరగానే ఎక్కడెక్కడో ఉన్న కార్యకర్తలు అందరూ ఒక్కసారిగా జైలు మార్గం వైపుకు దూసుకు వచ్చారు. కాన్వాయ్ జాతీయ రహదారి పైకి రాగానే వందల సంఖ్యలో రహదారిపై చేరుకున్న వైసిపి కార్యకర్తలు, అభిమానులు జగన్ వాహనానికి అడ్డు తగలకుండా చూసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. కార్యకర్తల సందోహాన్ని చూసిన జగన్ వాహనం బయటకు వచ్చి అభివాదం చేస్తూ అందరినీ పలకరిస్తూ వెళ్లారు. అక్కడి నుండి జగన్ కాన్వాయ్ నెల్లూరు నగరంలోకి ప్రవేశించగానే అయ్యప్పగుడి కూడలి నుండి వైసీపీ కార్యకర్తల అత్యుత్సాహాన్ని నిలువరిస్తూ కాన్వాయిని ముందుకు నడిపించడం పోలీసులకు శ్రమకు మించిపోయింది. కాన్వాయ్‌కు అడుగడుగునా కార్యకర్తలు, జగన్ అభిమానులు పరుగులు తీస్తూ వెళ్లారు. జన సందోహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జగన్ బయటికి వస్తూ అందర్నీ పలకరిస్తూ అభివాదం చేస్తూ వెళ్లారు. సర్వేపల్లి, నెల్లూరు రూరల్, నెల్లూరు, కోవూరు నియోజకవర్గాల నుండి వైసీపీ శ్రేణులు భారీ జన సమీకరణ చేపట్టడంతో జిల్లా కారాగారం నుండి కొండాయపాలెం గేటు ప్రాంతం వరకు వైసిపి కార్యకర్తలు భారీ ఎత్తున కదిలి వచ్చి కనిపించారు. పోలీసులు ఆంక్షలు విధించినప్పటికీ, ముఖ్యులైన వైసీపీ నేతలకు ముందస్తు నోటీసులు జారీ చేసినప్పటికీ భారీ స్థాయిలో వైసీపీ కార్యకర్తలు రోడ్లపైకి రావడం విశేషం. పోలీస్ ఆంక్షలు వారిని ఏమాత్రం నిర్వహించలేకపోవడం గమనార్హం. మొత్తానికి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన జిల్లాలోని వైసీపీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపిందనే చెప్పాలి.

## బూతులు మాట్లాడేవారే జగన్ వెంట ఉన్నారు

- గత 5 ఏళ్లలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారు
- జగన్ లాంటి వ్యక్తిని ప్రజలు దూరంగా పెట్టాలి
- సీఎం చంద్రబాబు అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారు
- సీఎం అవినీతిరహిత పాలన అందిస్తున్నారు - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, జులై 31, ప్రభాతవార్త** గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఫ్రస్టేషన్ ఎక్కువై అనవసర మాటలు మాట్లాడుతున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పక్కన వాళ్లు చెప్పింది వింటూ మాట్లాడుతున్నారని విమర్శించారు. రూరల్ నియోజకవర్గం బుజబుజ నెల్లూరులో గురువారం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో కలిసి 61 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో 61 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎక్కడి నుంచైనా నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని కోటంరెడ్డి సోదరులను అభినందించారు. అన్నకు తోడుగా గిరిధర్‌రెడ్డి ప్రజల సమస్యలను పరిష్కరించేలా పనిచేస్తున్నారని కొనియాడారు. నెల్లూరుకు వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి అనవసరంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో ఏ గ్రామానికైనా జగన్‌మోహన్ రెడ్డి తిరిగారా అని ప్రశ్నించారు. ఏ ఒక్క మంచి పని చేయలేదని, బూతులు మాట్లాడే వారినే లీడర్లుగా తన పక్కన పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యక్తిని ప్రజలు దూరంగా పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసిందని విమర్శించారు. బటన్ నొక్కి పాలన సాగించేవారని అన్నారు. ప్రతి ఒక్కరి అంతు చూస్తా అనడం తప్పితే మంచి మాటలు రావడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా రాష్ట్రంలో అవినీతిరహిత పాలన అందిస్తూముందుకు సాగుతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా బుజబుజ నెల్లూరులో ప్రధాన స్మశానంలో షెల్టర్ ఏర్పాటుకు 10 లక్షల నిధులు మంజూరు చేసిన ఎంపీ వేమిరెడ్డిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ సత్కరించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సహకారంతో రూరల్ నియోజకవర్గాన్ని అభివృధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి నారాయణతో కలిసి ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. స్మశాన వాటికలో షెల్టర్ నిర్మాణానికి సహకరించిన ఎంపీ వేమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపికి బై బై.. టిడిపికి జై..

- ఎమ్మెల్యే ప్రశాంతమ్మ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న విడవలూరు వైసిపి జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు
- జగన్ నెల్లూరులో పర్యటిస్తున్న వేళ ఎమ్మెల్యే ప్రశాంతమ్మ సమక్షంలో టిడిపిలో చేరిన బుచ్చి మండల మహిళా నాయకులు



**కోవూరు జులై 31, ప్రభాతవార్త** ఎమ్మెల్యే ప్రశాంతమ్మపై నోరు పారేసుకున్న ప్రసన్నను ఛీ కొడు తూ వైసిపికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కుంటున్నారు. కోవూరు నియోజ కవర్గ నాయకులు ఇప్పటికే వరస రాజీనామాలతో విలవిలలాడు తున్న వైసిపికి విడవలూరు మం డలంలో కోలుకోలేని ఎదురు దెబ్బతగిలింది. ప్రసన్న అనుచిత వాఖ్యలతో వైసిపికి ఛీ కొట్టి టిడిపికి జై కొట్టిన ఊటుకూరు పెద్దపాళెం సర్పంచ్ మేకల ప్రసనమ్మతో ప్రారంభైన వలసల పర్వం కంటిన్యూ అవుతూనే వుంది. తాజాగా గత నలభై ఏళ్లగా నల్లపరెడ్లతో నడిచిన విడవలూరు మండల వైసిపి సీనియర్ నాయకులు జెడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య వైసీపీకి రాజానామా చేసి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. జెడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్యతో పాటు గాదెలదిన్నె సర్పంచ్ తుమ్మల వెంకటేశ్వర్లు, వరిణి ఎంపిటిసి ఎంబేటి భక్తవత్సలం, వరిణి సర్పంచ్ రావెల మల్లికార్జున్లతో పాటు వందలాది మంది కార్యకర్తలతో టిడిపిలో చేరారు. ప్రసన్న వాఖ్యలకు నిరసనతో పాటు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అయ్యాక గతంలో గ్రావెల్, శాండ్ మాఫియాలు తోక ముడిచాయని ఆమె చేస్తున్న నిస్వార్ధ కార్యక్రమాలకు ఆకర్షితులమై తాము టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, వ్యక్తిగత హననానికి పాల్పడ్డ ప్రసన్న వ్యాఖ్యలకు నిరసనగా బుచ్చిరెడ్డి పాళెం మండల వైసిపి మహిళా నాయకులు బోనం అంకమ్మ, గరికపాటి విజయకుమారి, చెంబేటి పద్మల ఆధ్వర్యంలో దాదాపు రెండొందల మంది ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమక్షంలో పసుపు కండువాలను కప్పుకొని తమ పొలిటికల్ జర్నీ ప్రశాంతమ్మతోనేనని తేల్చి చెప్పారు. మహిళంటే కనీస గౌరవం లేని ప్రసన్న వాఖ్యలకు నిరసనగా తాము వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నట్లు మహిళా నేతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీహరి రెడ్డి, బెజవాడ వశీకృష్ణా రెడ్డి, ఆడపాల శ్రీధర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డి, కెవి శేషయ్య, ఆవుల వాసు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**చేజర్ల జులై 31 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చేజర్ల తహసిల్దారు బి.మురళీ తెలియజేశారు. ఈ సందర్భంగా చేజర్ల మండలంలోని చిత్తలూరు ఎస్‌సి కాలనీలో గురువారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి సమస్యలను పరిష్కరించుకునే విధంగా ఉండాలని అన్నారు. కాలనీ వాసులు 40 సంవత్సరాల క్రితం కట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రస్తుతం వర్షాలు వస్తే ఉరుస్తున్నాయని,నూతనంగా గృహాలను మంజూరు చేయాలని కాలనీ వాసులు కోరారు.సుమారు 45 కుటుంబాలకు గృహాలను మంజూరు చేయాలని విన్నవించుకున్నారు.అలాగే కాలనీలో డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని ఆ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. స్పందించిన తహసిల్దారు నూతన గృహాలు,డ్రైనేజి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఆర్ఐ సతీష్, భారత్ మహాసేన అధ్యక్షులు జూగుంట బాబు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పరదాలు కట్టలేదని బాధపడుతున్నారా.. జగన్‌రెడ్డి

**నెల్లూరు వేదాయపాలెం కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

నెల్లూరు, జులై 31, ప్రభాతవార్త -వైద్యం వైసీపీ అధ్యక్షులు, పులి వెందుల శాసనసభ్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరుకు వచ్చి వెళ్లారు. నెల్లూరు జైలులో మంచి బాలుడు, గుణవంతుడైన కాకాణి గోవర్ధన్‌రెడ్డి చూసొచ్చారు. మరో వైపు మహిళా ఎమ్మెల్యే నోరు పారేసుకుని నీచంగా మాట్లాడిన ప్రసన్న కుమార్‌రెడ్డిని చాలా సేపు పరామర్శించారు. బయటకు వచ్చాక సీఎం చంద్రబాబునాయుడిని, కూటమి ప్రభుత్వాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడారు. జగన్‌రెడ్డి మాటల్లో ఒక్కటి నిజం లేదు. జగన్‌రెడ్డి వస్తుంటే పోలీసులు ఆంక్షలు పెట్టి అడ్డుకుంటున్నారంట. నెల్లూరుకు వచ్చి పరామర్శించి పోతానంటే వందల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మీ నీచ రాజకీయాలకు అమాయకులు బలి కాకూడదని పోలీసులు జాగ్రత్తలుచేపడితే నోటి కొచ్చినట్టు మాట్లాడుతారా. వైసీపీ నేతలు అనుమతి పొందింది.. పరామర్శల కోసం మాత్రమే.. బహిరంగ సభకోసంకాదు. సీఎంగా జగన్‌మోహ న్‌ఎడ్డి వెలగబెట్టిన రోజుల్లో ఈ మాత్రం బయటకు రావాలంటే పరదాలు కట్టాలి. షాపులు మూసేయా లి. బ్యారికేడింగ్ చేయాలి, చెట్లు నరకాలి. పర్యటనల పేరుతో ప్రజలకు నరకం చూపిన నియంత జగన్‌రెడ్డి ..ఈ రోజు మేం ప్రజలను స్వేచ్ఛగా వదిలేస్తున్నాం. పరదాలు కట్టలేదని, చెట్లు నరకలేదని, షాపులు మూయలేదని జగన్‌రెడ్డి తెగ బాధపడిపోతున్నారు. వైసీపీ నేతలపై తప్పుడు కేసులు బనాయించారని నోటికొచ్చినట్లు మాట్లాడారు. తప్పులు కేసులంటే ఏంటో తెలుసా.. వైసీపీ పాలనలో చంద్రబాబునాయుడు, కింజారపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్‌రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్‌రెడ్డి, అస్మిత్, బీటెక్ రవీంద్రారెడ్డి, ఉక్కు ప్రవీణ్‌రెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి తదితరులపై బనాయించినవి, ఇవి ఏవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. దుర్మార్గంగా అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపించారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిని అయితే ఒక కేసులో బయటకు రాగానే, మరో కేసులో లోపలకు పంపి వేధించారు. అధికారుల గురించి జగన్‌రెడ్డి కొన్ని మాటలు మాట్లాడారు. జగన్‌రెడ్డి కారణంగా ఐఏఎస్ అధికారులు శ్రీ లక్ష్మీ ధనుంజయరెడ్డి, శ్యామల రావు, భాస్కర్, ఐపీఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నీ, పీఎస్ఆర్ సీతారామంజనేయులుతో పాటు డీఎంజీగా పని చేసిన వెంకటరెడ్డి జైలుకెళ్లారు. చంద్రబాబునాయుడి ఇంటికి తాళం వేసిందెవరు. టీడీపీ కేంద్ర కార్యాలయాన్ని ధ్వంసం చేసిందెవరు. ఆ రోజు ముఖ్యమంత్రి ఎవరు మాచర్లలో బుద్దా వెంకన్నను గడ్డపారతో పొడిచేందుకు ప్రయత్నించిన తురకా కిషోర్ మీ అనుచరుడు కాదా. ఉచిత ఇసుక గురించి జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గు చేటు. ఈ రోజు వెంకటరెడ్డి జైలుకెళ్లే పరిస్థితి వచ్చిందంటే వైసీపీ హయాంలో జరిగిన ఇసుక కుంభకోణమే కారణమని మరిచిపోయారా. కూటమి ప్రభుత్వ హయాంలో ఇసుక తవ్వకాలు ఒక పద్దతి ప్రకారం జరుగుతున్నాయి. రుస్తుం మైన్‌లో జరిగిన అక్రమాలకు సంబంధించి నాలుగేళ్లుగా ఇల్లీగల్ మైనింగ్ జరగలేదని వీఆర్వో సర్టిఫికేట్ ఇచ్చారని జగన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. 2024 జనవరి 2వ తేదీన మైనింగ్ డీడీ శ్రీనివాస్ ఒక రిపోర్టు ఇచ్చారు. క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ చేస్తూ అధికార పార్టీ నేతలు విజిలెన్స్ మైనింగ్ అధికారులకు నరకం చూపిస్తారని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. మైనింగ్ డీడీ ఆ రిపోర్టు ఇచ్చిన రోజు సీఎం ఎవరు జగన్‌మోహన్‌రెడ్డి, మైనింగ్ మంత్రి ఎవరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.



ఒక సీఎం పోస్టులో పని చేసిన వ్యక్తి ఇంత పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని చంద్రబాబు నాయుడు వర్గం కాలేజీ రాజకీయాల్లో కుమ్మేసిందని అప్పట్లో మేం కూడా విన్నాం. రామచంద్రారెడ్డిపై అటాక్ చేశాక చంద్రబాబునాయుడు వర్గమంతా మా సర్వేపల్లి నియోజకవర్గంలోని నిడిగుంటపాలెంలో తలదాచుకుంది. చంద్రబాబునాయుడిని చెప్పుతో కొట్టే దమ్ము మీ పెద్దిరెడ్డికి ఉందా. మిథున్ రెడ్డి జైలుకెళ్లేందుకు కారణం కక్ష సాధింపులు కాదు. జగన్‌మోహన్‌రెడ్డి దురాశ. జగన్‌రెడ్డి కనుసన్నల్లో జరిగిన ఇంటర్నేషనల్ లిక్కర్ స్కామ్ కారణంగా 40 మంది ముద్దాయిలుగా మారారు. 12 మంది జైలులో ఉన్నారు. మీతో కలిసి, మీ కోసం పని చేసిన వారంతా ఈ రోజు ఊచలు లెక్కపెడుతున్నారు. 2023 డిసెంబర్ 2, 16,17,18,19 వ తేదీల్లో రుస్తుం మైన్ నుంచి జేపీఎస్ లొకేషన్‌లతో సహా కలెక్టర్, ఎస్పీ, డీజీపీ సీఎస్‌తో సహా ఉన్నతాధికారులందరికి ప్రధానమంత్రి కూడా ఫిర్యాదులు పంపాం. మేం మైన్‌లోకి వెళ్లే సరికి ఒక ట్రక్కు మరో గోదాములో పేలుడు పదార్థాలు, 14 హిటాచీలు, 30 డంపర్లు భారీ ఎత్తున క్వార్ట్జ్ స్టాక్ ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం ఒక్క రుస్తుం మైన్‌లోనే 60 వేల టన్నులు క్వార్ట్జ్ కాకాణి అండ్ బ్యాచ్ దోపిడి చేసింది. ఈ క్వార్ట్జ్ విలువ రూ.150కోట్ల పైనే. తప్పులు చేసి అడ్డంగా దొరికిపోయిన కాకాణికి బెయిల్ ఇచ్చేందుకు కోర్టులు నిరాకరిస్తుంటే జగన్‌రెడ్డి సిగ్గుతో తలదించుకోవాలి. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం స్థానంలో కూర్చుని దుర్మార్గాలకు పాల్పడిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి. ఇల్లీగల్ మైనింగ్‌కు తెరలేపింది కూడా ఆయనే. దనదాహంతో కల్తీ మద్యం పోసి 30 వేల మంది ప్రాణాలను బలిగొన్నది జగన్‌మోహన్‌రెడ్డి. వేలాది కుటుంబాలు అనాథలుగా మారిపోయారు. రూ.3700 కోట్ల లిక్కర్ స్కామ్‌తో జగన్‌మోహన్‌రెడ్డి నరహంతుకుడిగా చరిత్రలో నిలిచిపోతారు. పుష్ప సినిమాలో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసి కోట్లు అర్జించే విధానం చూపించారు. నిజ జీవితంలో మద్యంతో అమాయకుల ప్రాణాలు తీసి వేల కోట్లు ఎలా పోగేసుకోవచ్చో జగన్‌మోహన్‌రెడ్డి చూపించారు. జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో జరిగిన లిక్కర్ స్కామ్ కథాంశంతో పుష్పకు మించిన సినిమా తీయొచ్చు. ఇన్ని పాపాలకు ఒడిగట్టిన జగన్‌రెడ్డి ఈ రోజు నెల్లూరుకు వచ్చి కాకాణి మంచి బాలుడు అని చెప్పేందుకు చంద్రబాబునాయుడిని తిడతారా. విలువలకు అర్థం తెలియని వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి. పదవి పోయి లెవన్ రెడ్డి(11)గా మారిపోయిన తర్వాత ఇప్పుడు నీతులు చెబుతారా. రేపు సాయంత్రం 5గంటలకు నెల్లూరు నర్తకీ సెంటర్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాపాలను ప్రజలకు చూపిస్తాం. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఎన్నో ఉద్యమాలు చేసినా నాపై ఒక్క కేసు పెట్టలేదు. కానీ జగన్‌రెడ్డి పాలనలో కాకాణి నాపై 18 అక్రమ కేసులు పెట్టించాడు. ఫైనాట్ 17 అన్న జగన్‌రెడ్డికి ప్రజలు 11 సీట్లు ఇచ్చిన తర్వాత ఆయన బంగాళఖాతంలో దూకాల్సిందే.

## యాక్సిస్ బ్యాంక్ కుంభకోణంపై రౌండ్ టేబుల్ సమావేశం



**నెల్లూరు సిటీ, జులై 31, ప్రభాతవార్త :** సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బిఎస్పి, పార్టీ నేతలకు ఆహ్వానం నెల్లూరు జిల్లాలో వెలుగులోకి వచ్చిన యాక్సిస్ బ్యాంక్ భారీ కుంభకోణంపై భవిష్యత్తు కార్యాచరణ చేపట్టే దిశగా యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య అధ్యక్షతన ఎల్లుండు శనివారం 2వ తారీఖున నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు ఉదయం 10 గంటలకు సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బిఎస్పి పార్టీల నేతలు, అన్ని ప్రజాసంఘాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ మేరకు కెసి పెంచలయ్య గురువారం మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యంని, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, బీఎస్పీ జిల్లా అధ్యక్షురాలు పుష్పాంజలి వారిని కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. వారి వెంట కొప్పాల రఘు, శేషం సుదర్శన్, సతీష్, చెంబేటి ఉష, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దచర్మ వ్యాధి పట్ల పశుపోషకులు అవగాహన కలిగి ఉండండి



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 31, ప్రభాతవార్త :** పశుపోషకులు ముద్దచర్మ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండి పశువులను సంరక్షించుకోవాలని, పశు సంవర్ధకశాఖ ఉపసంచాలకులు టి.సోమయ్య తెలిపారు. నెల్లూరు లోని పశుసంవర్ధకశాఖ జిల్లా కార్యాలయంలో ఉన్న క్లినిక్‌లో గురువారం ఆయన లంప్ స్కిన్ వ్యాధి సోకిన గేదెలను పరిశీలించి వైద్యం అంది ంచారు. క్లీనిక్ వచ్చిన పశుపోషకులకు మినరల్ ప్యాకెట్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం ద్వారా (లంప్ స్కిన్ వ్యాధి) ముద్దచర్మ వ్యాధిని అరికట్టవచ్చని చెప్పారు. ఈ వ్యాధి సోకిన పశువులను నెల్లూరు రైల్వే ఫడర్స్ రోడ్డులో ఉన్న క్లినిక్‌కి తీసుకు వస్తే నివారణ ఇంజక్షన్లు, మందులు అందిస్తామని వివరించారు. తెల్ల పశువుల్లో ఈ వ్యాధి ఎక్కువగా సోకుతుందని తెలిపారు. ఇప్పటి వరకు నెల్లూరు అర్బన్‌లో ఈ వ్యాధి నివారణకు 400 టీకాలు వేశామని తెలియజేశారు. అలాగే మేకలు గొర్రెల్లో బొబ్బ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని ఈ వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నామని వెల్లడించారు. ముద్దచర్మ వ్యాధికి జీవాలలో వచ్చే బొబ్బ వ్యాధి నివారణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, ఆ వ్యాధుల నివారణ కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. వెటర్నరీ పోలి క్లినిక్‌లో బొబ్బవ్యాధి నివారణ కోసం ఇంజక్షన్లు మందులు అందుబాటులో ఉన్నాయని, జీవాల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల రైతులు పశుగ్రాస రుణాలను సద్వినియోగం చేసుకోండి రెండు మూడు అంతకన్నా ఎక్కువ పశువులు ఉన్న రైతులు, పశుగ్రాసం పండించుకునే పొలం ఉన్న వారికి గడ్డి విత్తనాలు అందజేస్తున్నామని పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు వెటర్నరీ పాలీ క్లినిక్ వైద్యులు టి.సోమయ్య వెల్లడించారు. 10 సెంట్లు అంత కన్నా తక్కువ కాకుండా పొలం కలిగి ఉండి, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన వారికి మాత్రమే పశుగ్రాస విత్తనాలు అందజేస్తామని సోమయ్య వెల్లడించారు. ఇందుకోసం ఎన్ఆర్ఈజీఎస్‌తో కలిపి, భూమి దున్నుకునేందుకు, విత్తనాలు ఎరువుల కోసం రైతులకు రూ.37,500రూపాయల రుణాలు అందిస్తామని తెలిపారు. రైతులు పశుసంవర్ధకశాఖ అందించే పశుగ్రాస రుణాలను సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.కృష్ణమూర్తి, ట్రైనింగ్ డాక్టర్లు ఎం.అరుణ తదితరులు పాల్గొన్నారు.

### జగన్‌మహన్‌రెడ్డి నెల్లూరు పర్యటనను విజయవంతంచేసినందుకు ధన్యవాదాలు



**కావలి,రూరల్,జులై31,ప్రభాతవార్త:** మాజి ముఖ్యమంత్రి,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటనకు కావలి నియోజకవర్గంనుంచి గురువారం భారీ సంఖ్యలో స్వచ్ఛందంగ పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి వక్కరికి పేరుపేరున కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్,మాజి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపాడు.

## అల్లి బుజ్జమ్మ కుటుంభ సభ్యులను పరామర్శించిన మన్నెమాల



**కావలి,రూరల్,జులై31,ప్రభాతవార్త:** కావలి పట్టణ కాపు నాయకులు అల్లి ప్రసాద్ తల్లి అల్లి బుజ్జమ్మ గురువారం స్వర్గస్తులై నారు. విషయం తెలుసుకున్న కావలి మాజి ఎఎమ్‌సి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి కావలి పట్టణంలోని పుల్లారెడ్డి నగర్‌లో వారి నివాసానికి వెళ్ళి అల్లి బుజ్జమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె మృతికి గల కారణా లనుఅమె కుమారుడు అల్లి ప్రసాద్‌ను అడిగి తెలుసుకు న్నారు .అనంతరం అల్లి ప్రసాద్‌ను వారి కుటుం భసభ్యులను పరామర్శించి ప్రఘాడ సంతాపాన్ని తెలియజేశారు.

## పాలిసెట్ స్పాట్ అడ్మిషన్‌లు ప్రారంభం



**కావలి,రూరల్,జులై31,ప్రభాతవార్త:** పాలిసెట్ 2025కు సంబందించిన స్పాట్ అడ్మిషన్‌లు ఆగష్టు రెండవతేదినుంచి 5వతేదీ వరకు రుద్రకోట,కావలి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలనందు నిర్వహిం చబడుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ సుశీల్‌కుమార్‌ప్రియ తెలిపాడు.ఈసందర్బంగ గురువారం ఆయన మాట్లాడారు.స్పాట్ అడ్మిషన్‌లకు చివరితేది ఆగష్ట్ 5వతేది అని దీని తర్వాత ఎలాంటి అడ్మిసన్‌లు స్వీకరించబడవని తెలియజేశాడు.స్పాట్ అడ్మిషన్‌ల కోరు అభ్యర్దుల అర్హతలు పదవతరగతి పాసయి నవారు ,ఇంటర్‌మీడియట్ పాస్,లేదా ఫెయిల్ అయినవారు ఐటిఐ పాస్,లేదా ఫెయిల్ అయినవారు మరియు పాలీసెట్ 2025కి అసలు అప్లైచేయనివారు కూడ అర్హులేనని వివరించాడు.పదవతరగతి మార్కుల జాబిత, ట్రాన్‌వర్ సర్టిఫికేట్(టిసి),4వతదగతినుంచి పదవతరగతి చదివిన పాఠశాల స్టడిసర్టిఫికేట్ 2025 పాలిసెట్ హాల్‌టికెట్(ధరఖాస్తుచేసి పరీక్ష వ్రాసినవారు)2025 పాలిసెట్ ర్యాంక్ కార్డు (అర్హతసాధిం చినవారైన, సాదించనివారైన)కులం సర్టిఫికేట్ ప్రవేశ రుసుము 5800 రూపాయలతో వరిజనల్ సర్టిఫికే ట్లతో హాజరు కావాలన్నారు.స్పాట్ అడ్మిషన్ పొందిన అభ్యర్దులకు ప్రభుత్వ ఫీజురీఎంబర్స్‌మెంట్ సదు పాయం అభించునని తెలియజేశాడు.మాకాలేజిలో విద్యార్దులకు ఈక్రింది శాఖలు అందుబాటులో వున్నా య న్నారు. ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఇఇఇ) సివిల్ ఇన్‌జనీరింగ్ మరిన్ని వివరములకు ఇఇఇ హెచ్ ఓడి సుబ్బన్న సెల్ సంబర్ 7981307400,సివిల్ ఇంజనీరింగ్ హెచ్ఓడి ఎస్ శ్రీనివాసరెడ్డి సెల్ నంబర్ 9440394524లను సంప్రదించాలని తెలిపారు.

## ప్రజల సహకారం అవసరం



**కోవూరు జూలై31 ప్రభాతవార్త :** గ్రామాల్లోని ప్రజలు చెత్తా చెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా మీ ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని డీఎల్‌పీవో డాక్టర్ పి. రమణయ్య అన్నారు. కోవూరులోని చెర్లోపాలెం గ్రామంలో జరుగుతున్న ఐవీఆర్ఎస్ , చెత్త తరలింపు కార్యక్రమాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. మీరిచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్త రూపంలో అందజేస్తే వాటి ద్వారా చెత్త నుంచి సంపద కేంద్రాల్లో రైతులకు ఉపయోగపడే ఎరువులను తయారు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కరుణకుమారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రేవంత్, తదితరులు ఉన్నారు.

## కుట్టు శిక్షణ మహిళలకు ఉపయోగకరం



**కోవూరు జూలై31 ప్రభాతవార్త :** మహిళలు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం వలన అది వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ సచివాలయంలో ఉన్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో మహిళలకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుందన్నారు. జిల్లాలోనే ప్రథమంగా ఈ శిక్షణా శిబిరాన్ని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్‌ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఆగస్టు మొదటి వారంలో శిక్షణ కూడా పూర్తవుతందన్నారు. తద్వారా మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు పలు సూచనలు చేశారు.

## ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన అవసరం



**కోవూరు జూలై31 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం దోమల వంటి వాటి వలన వచ్చే వ్యాధులపై విద్యార్థులకు ఇనమడుగు హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ఆరోగ్య సూత్రాలపై అవగాహన చేసుకో వాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఇంటి పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యగా చిన్నారులకు ప్రివెంటివ్ మందును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆంగ్ల బోధన శిక్షణకు పాటూరు ఉపాధ్యాయిని



**కోవూరు జూలై31 ప్రభాతవార్త :** దక్షిణ భారత స్థాయిలో బెంగుళూరు నగరంలో ఆగస్టు 1వ తేది నుంచి నెల రోజుల పాటు జరగనున్న రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమానికి కోవూరు మండలం పాటూరు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయిని జాలాది కేశవర్ధిని ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో ఉపాధ్యాయిని అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో ఇటీవల నూతన పాఠ్య పుస్తకాలకు అనుగుణంగా సృజనాత్మక బోధన పద్ధతులు, బోధనాభ్యాసన పరికరాలు తయారీ మొదలగు అంశాలకు సంబంధించి శిక్షణ అందిస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన ఆంగ్ల ఉపాధ్యాయ బృందంలో నెల్లూరు జిల్లా నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు తమ పాఠశాల ఉపాధ్యాయురాలు కేశవర్ధిని కావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్, ఉమా మహేశ్వరి, విజయకుమారి, అరుణ, శేషయ్య, వల్లీబాషా, కృష్ణమోహన్, శీనమ్మ, సీఆర్ఎంటీ శ్రీనివాసులు ఉన్నారు.

## విధి నిర్వహణలో జయరాజ్ సేవలు స్ఫూర్తిదాయకం



**కోవూరు జూలై31 ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేసిన జయరాజ్ విధి నిర్వహణలో అంకితభావానికి స్ఫూర్తిదాయకమని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం పదవీ విరమణ చేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి జయరాజ్ దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారిగా జయరాజ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పై అధికారులు ఇచ్చిన ఆదేశాలను బాధ్యతగా చేపడుతూ వారి మన్ననలు కూడా పొందారన్నారు. ప్రభుత్వ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని అయితే ఆ పదవిలో ఉండగా వారు చేసిన సేవలు గుర్తుండి పోతాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, సన్మాన గ్రహీత జయరాజ్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా కోవూరు మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు , గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సీహెచ్‌సీలో డ్యూటీల విషయంలో రగడ



**కోవూరు జూలై31 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సింధు అనే నర్సు కారణంగా తాము అనేక ఇబ్బందులు పడుతున్నామంటూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెడ్ నర్సులు, ఇతర సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ఈ సీహెచ్‌సీలో నర్సుగా పనిచేస్తున్న సింధు అనే మహిళ తనకు రాత్రి వేళల్లో డ్యూటీలు వేస్తే ఒప్పుకునేది లేదని తమపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారన్నారు. ఒకవేళ తనకు నైట్ డ్యూటీ వేస్తే నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తుందన్నారు. ఇప్పటివరకు సజావుగా సాగిన తమ డ్యూటీలు కేవలం సింధు కారణంగానే ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరి వలన తామంతా అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం ఈ సీహెచ్‌సీలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. వారిచ్చిన ఆదేశాల ప్రకారమే తాము నడుచుకుంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం హెడ్ నర్సు ప్రసూన లత, హైమావతి, తదితరులు ఉన్నారు.

## ఉపాధి శ్రామికులకు హాజరు తప్పనిసరి

– డ్వామా పీడీ గంగాభవాని



**వింజమూరు, జులై 31, ప్రభాతవార్త :** ఉపాధి హామీ శ్రామికులకు రెండు పూటలా హాజరు తప్పనిసరిగా ఉండాలని డ్వామా పీడీ గంగాభవానీ తెలిపారు. గురువారం వింజమూరు పంచాయతీ పరిధిలో మోటచింతలపాలెం చెరువు నందు జరుగుతున్న ఫిష్ పాండ్ పనులను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి శ్రామికుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామీ శ్రామి కులు తప్పనిసరిగా రెండు పూటలా పనులకు వెళ్లి తమ హాజరు వేయించుకోవాలని అలా లేని యెడల ఆ రోజు పని చేసినప్పటికి కూలీ నమోదు కాదని తెలిపారు. త్వరలో ఫిష్ యాప్ వస్తుందని, దాని ప్రకారం ఉదయం సాయంత్రం రెండు పూటలా ఫోటోలు తీయించాలని వాటిని అప్లోడ్ చేసినట్లయితే ఆ రోజు కూలి నమోదు అవుతుందన్నారు. ఉదయాన్నే ఆరు గంటలకు పనిలోకి వెళ్లి ఫొటో తీయించుకున్న తర్వాత తిరిగి 11గంటలకు ఫొటో తీయించుకోవాలని ఆ రెండు ఫోటోలు అప్లోడ్ కావడానికి రెండు పూటలా పనులు చేయాలని తెలిపారు. అదే విధంగా క్షేత్ర సహాయకులు సూచించిన పని కొలతలను చేసి 307 రూపాయల కూలిని పొందాలన్నారు. సమయపాలన పాటించి పనులు చేసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన కొలతల ప్రకారం రెండు పూటలా పనులు చేసి నిర్దేశించిన వేతనాన్ని పొందాలని తెలిపారు. కావున ఉపాధి శ్రామికులు ఉపాధి హామీ అధికారులు సూచించిన సూచనలు మేరకు పనులు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ కృష్ణారావు, టీఏ మురళి క్షేత్ర సహాయకులు శ్రీనివాసులు, ఉపాధి హామీ శ్రామికులు ఉన్నారు.

## ఎంఈఓగా పోలుబోయిన బాధ్యతలు స్వీకరణ



**వింజమూరు, జులై 31, ప్రభాతవార్త :** వింజమూరు మండల విద్యాశాఖ అధికారిగా చాకల కొండ ఆర్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పోలుబోయిన రమేష్ మండల ఎంఈఓగా గురువారం బాధ్యతలు స్వీకరి ంచారు. ముందుగా ఎంఈఓ-2 మధుసూదన్‌రెడ్డిలు నూతన ఎంఈఓను శాలువా పూలమాలతో ఆహ్వానించారు. ఎంఈఓగా రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కార్యాలయం సిబ్బంది మాట్లాడుతూ అనుభవం దృష్టి కోణం నిబద్ధత, మండల విద్యా వ్యవస్థకు కొత్త దిశను చూపుతాయని ఆశించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తూ మండల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయులతో కలిసి మెరుగైన ఫలితాలను సాధించేందుకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది మౌనిక, శ్రీహరి, మధు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ ఏర్పాటుకు అంకినపల్లి ఆర్థిక సహాయం



**వింజమూరు, జులై 31, ప్రభాతవార్త :** వింజమూరు మండలం గుండేమడకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందు హిందీ టీచర్ కొరతతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను స్థానిక నివాసి ఎఫ్‌సీఐ మాజీ డైరక్టర్ అంకినల్లి ఓబుల్‌రెడ్డి, విద్యార్థులు భవిష్యత్తును దృష్టిఓల ఉంచుకుని హిందీ సబ్జెక్టును బోధించేందుకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు కనకరావుకు సూచించారు. వాలంటీర్ ఏర్పాటుకు అవసరమైన పారితోషికం కింద తన వంతుగా 10000 రూపాయలను ప్రధానోపాధ్యాయులకు గురువారం అందజేశారు. అలాగే గ్రామంలోని పలువురు దాతలను హిందీ బోధన వాలంటీర్‌కుఅవసరమైన నగదును సమకూరుస్తామన్నారు. అలాగే కే.రాఘవురామయ్య, కే.శ్రీనివాసులు, జి.వెంగల్‌రెడ్డి, వై.భాస్కర్‌రెడ్డిలను ఆర్థిక సహకారం అందించాలని అంకినపల్లి కోరారు. హిందీ బోధనకు అవసరమైన వాలంటీర్‌ను ఏర్పాటుకు సహకరించిన గ్రామ పెద్దలకు ప్రధానోపాధ్యాయులు కనకారావు, ఏఎంసీ చైర్మన్ నాగేష్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 మధుసూదన్‌రెడ్డి, కర్ణం శ్రీనివాసనాయుడు, బుర్ర శ్రీనివాస్ యాదవ్, పలసాని నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ వితరణ



**కావలిరూరల్,జూలై31ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మనం రవిచంద్ర సతీమణి స్వర్గీయ మనం విజయ కుమారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా గురువారం కావలి వెంగళరావు నగర్‌లోని వారి స్వగృహంలో పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ పంపిణీ చేశారు వారి స్వగృహంలో విజయ కుమారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అమె జ్ఞాపకార్థం 12 మంది పేద విద్యార్థులకు ఒక్కోక్కరికి రూ. 6 వేల చొప్పున, మొత్తం రూ. 60 వేలు స్కాలర్‌షిప్‌ల కింద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టి రాష్ట కార్యదర్శి మాజీ ఏయంసీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, కమ్మవారి సేవా సంఘం భాద్యులు గడ్డం శ్రీనివాసుల నాయుడు, మన్నవ రవిచంద్ర సోదరుడు స్వర్గీయ మన్నవ చంద్రమౌళి తనయకుడు మన్నం యశ్వంత చౌదరి, పలువరు ప్రముఖులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## కావలిలో అల్లి బుజ్జమ్మ 141వ నేత్రదానం



**కావలిరూరల్,జూలై31ప్రభాతవార్త :** కావలి పట్టణం పుల్లారెడ్డి నగర్‌కు చెందిన అల్లి బుజ్జమ్మ(82) 141వ నేత్రదానం చేశారు. ఆమె వారి స్వగృహంనందు వృద్ధాప్యంతో మరణించారు. కావలి రెడ్ క్రాస్ మరణాంతర సేవల విభాగం కన్వీనర్ కలికి శ్రీహరి రెడ్డి ప్రేరణతో ఆమె కుమారుడు అల్లి ప్రసాద్ రావు తన తల్లి నేత్రదానానికి అంగీకరించారు. దీంతో కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం పర్యవేక్షకురాలు ఇలింద్రా శ్రీవాణీ బుజ్జమ్మ నేత్రలను నెల్లూరు మోడ్రన్ ఐ బ్యాంకుకు దానం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఆమె కార్నియాలను మోడరన్ ఐ బ్యాంకు టెక్నీషియన్ నాగేశ్వర రావు సేకరించారు. కుటుంబ సభ్యులకు కలికి శ్రీహరి రెడ్డి నేత్రదాన ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మరణాంతరం నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరు అంధులకు చూపు కల్పించవచ్చని, నేత్రదానాన్ని కుటంబ సభ్యులు సంప్రదాయబద్దంగా పాటించాలని ఇలింద్ర శ్రీవాణి పేర్కొన్నారు. నేత్రదాత బుజ్జమ్మ కుమార్తెలు శైల, సుగుణ, విజయ, భాగ్యలక్ష్మీ, కోడలు సునీత, మనవరాళ్ళు ప్రియభాను, సుప్రియ,మనవడు ద్వారకాశాయిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కావలి రెడ్ క్రాస్‌లో ఇది 141వ నేత్రదానం అని రెడ్ క్రాస్ ఛైర్మన్ రవి ప్రకాష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రవేటు ట్రావల్స్ బస్సు డ్రైవర్ మృతి



**కావలిరూరల్,జూలై31ప్రభాతవార్త :** కావలి మండలం, అడవిరాజుపాలెం వద్ద ఆర్‌కె. డాబా సమీపంలో ఎన్‌హెచ్ 16పై బుదవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడకు చెందిన కోదాటి రాజు(47), మృతి చెందినట్లు కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ జి. రాజేశ్వర రావు తెలిపారు. మృతుడు విజయవాడకు చెందిన చలసాని ట్రావెల్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడన్నారు. ఆయన బస్సులో డ్రైవింగ్ చేస్తూ విజయవాడ నుండి బెంగుళూరుకు వెల్తుండగా సంఘటనా స్థలం వద్ద ముందు వెల్తున్న లారీని డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బస్సు డ్రైవర్ రాజు బస్సును మరో పక్కకు తీప్పడంతో ముందు వెలుతున్న లారీని బస్సు ఢీకోంది. దీంతో స్టీరింగ్‌కు సీటుకు మద్య బాగంలో మృతుడు రాజు ఇరుక్కుపోయి బలమైన దెబ్బలు తగిలి చనిపోయినట్లు మృతుని బార్య సంధ్య కావలి రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సిఐ రాజేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పేదలకు దోమ తెరలు, భోజనం ఫ్యాకెట్లు వితరణ



**కావలిరూరల్,జూలై31ప్రభాతవార్త :** నెల్లూరు పట్టణ నివాసులు కీ.శే కె. రాములు 31వ వర్ధంతి సందర్బంగా వారి కుమారులు, కుటుంభ సభ్యులు గురువారం కావలి పట్టణ పరిసర ప్రాంతమైన బుడగుంట గిరిజన కాలనీలోని పేదలకు దోమ తెరలు, భోజనం ఫ్యాకెట్లు వితరణ చేశారు. రాములు తనయుడు కె. శ్రీనివాసరావు, కోడలు లలిత, డిల్లీలో నివాసం వుంటున్న కె. కనకా రావు, విజయలక్ష్మీ దంపతులు కాలనీలోని 30 కుటుంబాలకు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో దోమ తెరలు, భోజనం ఫ్యాకెట్‌లు పంఫిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యుడు ఖాధర్ భాషా మాట్లాడుతూ కాలనీలో నివసిస్తున్న గిరిజనులు ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో నివసిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత శాసన సభ్యుడు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి వీరి పరిస్థితి గుర్తించి అందరికి పక్కా గృహాలను నిర్మిస్తూ వుండటం గొప్ప విషయం అన్నారు. ఇల్లు నిర్మిస్తున్న సందర్భంగా వారు పూరి గుడిసెలను వదిలివేసి రోడ్డు మీద నివసిస్తున్న సందర్భంగా వారికి, వారి పిల్లలకు దోమలు కుట్టకుండా వుండేందుకు కీ.శే కె. రాములు వర్ధంతి సందర్భంగా దాతలు దోమతెరలు, భోజనం ప్యాకెట్‌లు పంపిణీ చేయడం అభినందనీయమని, వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక ఆధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు ఎం.వి.ఎస్ ప్రసాద్ రావు, దాతలు పాల్గోన్నారు.

## కుట్టు శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన బిసి కార్పోరేషన్ ఇడి



**రాపూరు,జూలై31ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని పాత మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని గురువారం నెల్లూరు బిసి కార్పోరేషన్ ఇడీ నిర్మలా దేవి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కుట్టు శిక్షణక వచ్చిన మహిళలను అడిగి వారు ఎవిధంగా శిక్షణ పోందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుందని దాని ద్వారా వారు జీవనోపాధిని పెంపోందించుకోవాలని కోరారు. ఇక్కడ శిక్షణ నిర్వహిస్తున్న శిక్షకురాలు బాగా నెర్పిస్తున్నట్లు ఆమె కితాబు ఇచ్చారు. ఈమె వెంట మండల కార్యలయం పరిపాలనాధికారి దామోదర్ రెడ్డి, సీనియర్ సహాయకుడు పి. చంద్రశేఖర్, కుట్టు శిక్షణదారులు షబ్నా, సహాయకులు విజయలక్ష్మీ, పలువురు మహిళలు వున్నారు.

## నిధుల సక్రమ నిర్వహణకు తగు జాగ్రత్తలు

**లీగల్ కోఆర్డినేటర్స్, అకౌంటెంట్స్‌లకు సమీక్షా సమావేశం :డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి**



**నెల్లూరు కాల్లెక్టరేట్, జులై 31, ప్రభాతవార్త** డి.ఆర్.డి.ఎ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.నాగరాజ కుమారి అద్వర్యం లో జిల్లాలోని అందరూ ఎల్.సి. లకు, అకౌంటెంట్లుకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు మండల సమాఖ్యలలో ప్రతి నెలవారీ పుస్తక నిర్వహణ, లావాదేవీలు, మీటింగులు జరుగు విధానంపై సమీక్ష చేయడం జరిగింది. మండల సమాఖ్యాలలో వసూళ్ళు చెల్లింపులు జరిగే విధానంపై ఖర్చులు జమలు నిర్వహణ పై ఎల్.సి. లకు, అకౌంటెంట్లుకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. మండల సమాఖ్యలకు జమ అయిన వివిధ రకాల ఫండ్ లకు సంబంధించిన వివరాలను ఒక రిజిస్టర్‌లో నమోదు చేయమని చెప్పడం జరిగింది. మండల సమాఖ్యాలలో బడ్జెట్ ను కేటాయించిన బడ్జెట్ ఐ డి ప్రకారమే ఖర్చు పెట్టవలెనని సూచించడం జరిగింది. మండల సమాఖ్యాల ఆర్థిక నిర్వహణ, క్రమ శిక్షణ మొదలగు అంశాలలో ఎల్.సి.లు, అకౌంటెంట్లు జాగ్రత్త వహించి నిధుల సక్రమ నిర్వహణకు తగు జాగ్రత్తలు తీసుకోనవలెనని ఆదేశించారు. ఈ సమావేశానికి జిల్లా సమాఖ్య పదాధికారులు, డి.పి.యం, ఎ.పి.యం, ఎల్.సి.లు, అకౌంటెంట్లు హాజరు కావడం జరిగింది

## భూసమస్యల పరిష్కారానికి కృషి : సబ్ కలెక్టర్ శ్రీపూజ



**వరికుంటపాడు, జులై31, ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగ నెలకొనివున్న భూసమస్యలను పరిష్క రిం చేందుకు కృషి చేస్తున్నట్లు కందుకూరు సభ్‌కలెక్టర్ తిరుమని శ్రీపూజ తెలిపారు.గురువారం మండలంలోని గొల్లపల్లి రెవెన్యూ పరిధిలో గత 20సంవత్సరాల క్రితం 40మంది లబ్దిదారులకు షుమారు 102ఎకరాల్లో భూపంపిణి జరిగిందని అయితే ఆభూమికి సంబందించి లబ్దిదారులకు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవ డంతో గొల్లపల్లి గ్రామానికి చెందిన కొంతమంది లబ్దిదారులు పిజిఆర్ఎస్‌లో అర్జి సమర్పించ డంతో సబ్‌కలెక్టర్ ఆభూములను పరిశీలించారు.స్థానికులు సబ్‌కలెక్టర్‌కు ఆభూమి గొల్లపల్లి ,ఎర్రంరెడ్డిపల్లి గ్రామలకు సంబం దించిన సమస్యగ మారిందని రెండు గ్రామాల ప్రజలు పట్టాలు పొందివున్నారని తెలప డంతో సబ్‌కలెక్టర్ శ్రీపూజ మాట్లాడుతు పదిరోజుల వ్యవదిలో ఇరు గ్రామాల లబ్దిదారులు కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.అలా పరిష్కారం కానియడల తాము రెవెన్యూచట్టప్రకారం చర్యలు తీసుకొని భూమిపై లేనివారిని భూమిని అమ్ముకున్న వారిని తొలగించి మిగిలిన వారికి హద్దులు చూపించడం జరుగుతుంద న్నా రు.త్వరగ ఆసమస్యను పరిష్కరించుకోవాలని సూసించారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ హేమంత్‌కుమార్ ఆర్ఐ అర్షద్‌అహమద్,విఆర్ఓ కొండా శ్రీనివాసరావు,ఆంతోనిబాబు,స్థానిక టిడిపి నేతలు గంగవరపు పుల్లయ్యనాయుడు,గంగవరపు శివరామయ్య,వెంకటరత్నం,తదితరులు పాల్గొన్నారు.

## 21 అజెండాలు ఏకగ్రీవంగా ఆమోదం

**- చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ**



**బుచ్చి జులై 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధికి కృషి చేద్దా మని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా పిలుపునిచ్చారు.బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశాలలో ఆమె మాట్లాడుతు పట్టణం అభి వృద్దికి అత్యవసర పనులకు సంబందిం చిన 21 పాలనా



అనుమతులు ప్రతి పాదనను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు. అక్రమ లేవుట్లు రెగ్యులైజ్ చేసుకోవాలని అన్నారు.బుచ్చిరెడ్డపాళెం పట్టణా బివృద్దికి పూర్తి సహాస హాకారాలు అందిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్ర భాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలి పారు. పట్టణ పరిధిలోని రోడ్లు,డ్రైన్లు వీది. లైట్లు తదితర 12 అభివృద్ది పనులు చేప దున్నామని అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ డి బాలకష్ణ, అక్రమ లేవుట్లు క్రమబద్దీకరించాలని కోరారు.త్వరలోని పట్టణ పరిధిలో అక్రమంగా వేసిన లేఔట్‌లపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సి లర్లు,కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో కొత్తగా 5,489 పెన్షన్‌ల మంజూరు



**నెల్లూరు కలెక్టరేట్, జులై 31, ప్రభాతవార్త** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నెల్లూరు జిల్లాలో కొత్తగా 5,489 పెన్షన్‌లను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము మంజూరు చేశారని డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టరు వి. నాగరాజ కుమారి తెలియపరుస్తూ గతంలో భర్త తీసుకుంటున్న పింఛను భర్త మరణించిన తరువాత వారి భార్యకు ఆ పింఛను ప్రభుత్వం మంజూరు చేయడమైనది, కొత్త పింఛన్లను సాదారణ పింఛన్ల తోపాటు ఆగష్టు 1వ తేదీన, బయోమెట్రిక్ అతంటికేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని డిఆర్డిఏ పిడి నాగరాజా కుమారి తెలిపారు.

## తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నులను విధిగా వసూలు చేయండి : కమిషనర్ వై.ఓ నందన్





**నెల్లూరు కార్పొరేషన్ జులై 31 ప్రభా తవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరి ధిలోని అన్ని డివిజన్లలో తాగునీటి కు ళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి ప న్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించా రు.కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ సమా వేశం మందిరంలో ఇంజనీరింగ్ విభా గం, హౌసింగ్ , టిడ్ కో అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని గృహాలకు తాగునీటి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్ను పరిధిలోకి రాకుండా అక్రమంగా వాడుతున్న కుళాయిలను గుర్తించి పన్నులు నమోదు చేయాలని సూచించారు. సచివాలయాల పరిధిలో అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి వాటిని క్రమబద్ధీకరించడంలో అమెనిటీస్ కార్యదర్శులు బాధ్యత వహించాలని సూచించారు.సర్వేల ద్వారా గుర్తించిన అనధికార కనెక్షన్ల యజమానులకు నోటీసులు జారీ చేసి, వాటిని క్రమబద్ధీకరించి, పన్ను పరిధిలోకి తీసుకువచ్చి, పన్నుల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మొండి బకాయి దారులకు కోర్టుల ద్వారా సమన్లు జారీ చేసి నేషనల్ లోక్ అదాలత్ ద్వారా అపరాధ రుసుములు వసూలు చేసేలా ఛార్జ్ షీట్ల దాఖలకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రతి ఏటా నెల్లూరు నగరపాలక సంస్థ నుంచి సుమారుగా 40 నుంచి 50 కోట్ల రూపాయల వరకు నగరవ్యాప్తంగా తాగునీటి సరఫరా వ్యవస్థకు కేటాయిస్తున్నామని, తాగునీటి పన్నుల వసూళ్లతో నగరవ్యాప్తంగా తాగునీటి వ్యవస్థకు అవసరమైన నూతన పైపులైన్ల నిర్మాణం, మెరుగైన తాగునీటి స్వచ్ఛత, నూతనంగా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణం తదితర అన్ని సదుపాయాలను కల్పించగలమని వివరించారు.పన్నుల వసూళ్ల ప్రక్రియతో పాటు సచివాలయాల పరిధిలో తాగునీటి సరఫరా పైపులైన్ల లీకేజీ, మరమ్మతు అవసరమైన పైపులైన్ల వివరాలను వార్డు అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో అన్ని డివిజన్లలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తాగునీటి సరఫరా జరిగేటట్లు పర్యవేక్షించాలని సూచించారు. హౌసింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వారము తప్పనిసరిగా ఒక స్టేజ్ కన్వర్షన్ తో పాటు ఒక నిర్మాణం పూర్తయ్యేలా ప్రణాళికగా పనులను పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. హౌసింగ్ విభాగం స్పెషల్ ఆఫీసర్లంతా తమకు కేటాయించిన లేఔట్లను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, సంబంధిత విభాగం ఏ.ఈ లతో కలిసి పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు,ఈ.ఈ రహంతు జానీ, అనిల్ కుమార్, డిఈ.లు రఘురాం, అసిస్టెంట్ ఇంజనీర్లు,వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



**కోవూరు జులై31 ప్రభాతవార్త :** కోవూరు మండలంఇనమడుగు గ్రామంలో గురువారం కోటిరూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన పెట్రోల్ బంక్ ను , 25 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న గోదాము ప్రహరీ గోడకు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ప్రారంభోత్సవ శంకుస్థాపన కార్యక్రమాల ను అత్యంత వైభవంగా చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవూరులో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ దినం దినం అభివృద్ధి చెందుతూ రైతుల సేవలో తరిస్తుందన్నారు. ప్రస్తుతం పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టి పెట్రోల్ బంక్ వినియోగదారులకు కూడా సకాలంలో నాణ్యమైన సేవలు అందించాలన్నారు. సొసైటీని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న పర్సన్ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డిలను ఈ సందర్భంగా అభినందించారు. అంతకుముందు ఊరి పొలిమేర నుంచి పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలను మేళతాళాలు, మంగళవాయిద్యాలతో పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ పెట్రోల్ బంక్‌ను తీర్చిదిద్దిన సొసైటీ యాజమాన్యాన్ని , హెచ్‌పీ పెట్రోల్ బంక్ వారిని ప్రత్యేకంగా అబినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి,జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి డీసీవో గురప్ప, శాఖాధికారి తిరుపాల్‌రెడ్డి, ఎస్‌డీఎల్‌సీవో సుమలత, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, వేగూరు సర్పంచ్ అమరావతి, పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, పురుషోత్తం,వేగూరు సుబ్బానాయుడు,కరేటి శ్రీనివాసులు,, జొన్నవాడ దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి,,ఇంతా మల్లారెడ్డి,దాసరిమురళి, శ్రీధర్‌నాయుడు,ు జి. ఉమా, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, నాగరాజు చైతన్య, సుధాకర్, వెంకట్,సీహెచ్ పెంచలయ్య, జి. అశోక్‌కుమార్, డి.శ్రీనివాసులు నాయుడు,విన్నకోట రాధాకృష్ణ, జమీర్ బాషా, మసూద్, జహంగీర్, కూటమినేతలు శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు,అల్తాఫ్, పెద్ద సంఖ్యలో నేతలు ఉన్నారు

## కావలి టీడీపి కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం



**కావలిరూరల్, జులై31ప్రభాతవార్త** రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్ర మాన్ని పట్టణంలోని 5 క్లస్టర్‌లు డోర్ టూడోర్ డెలివరి కార్యక్రమం 100 శాతం పూర్తి చేసిన సందర్భంగా కావలి టీడిపి కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించా రు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ నాయకులు, క్లస్టర్ సభ్యులు, యూనిట్ సభ్యులు బూత్ కన్వినర్‌లు, కోకన్వినర్‌లు, తదితరులున్నారు.

## మినగల్లులో వంద ఏకరాల సిజెఎఫ్ఎస్ ల్యాండ్ పరిశీలన



**బుచ్చి జులై 31 ప్రభాతవార్త** మినగల్లు గ్రామంలోని 100 ఏకరాల సిజెఎఫ్ఎస్ ల్యాండును పరిశీలించడానికి ఐఎఎస్ రఘు రామ రాజు,డిఐఎస్ సత్యనారాయణరెడ్డి,ఎంఎస్ పాపిరెడ్డి,సోమశేకర్, విఆర్ఓ వెంకటేశ్వర్లు వీరి వెంట ఉన్నారు. ఇటీవల సిజెఎఫ్ఎస్ భూములు గురించి కోవూరు శాసనసబ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగా స్పందించిన ఆమె జాయింట్ కలెక్టర్‌కి తెలియజేయడంతో ఆయన మినగల్లు గ్రామానికి వచ్చి పూర్తి స్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత గురువారం సంబందిత అధికారులను పంపించడంతో నాయకులు,గ్రామస్తులు ఎమ్మెల్యేకి,జాయింట్ కలెక్టర్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపినాయకులు బోర్రురాము గ్రామప్రజలు పాల్గొన్నారు.

## చిన్నబ్బీపురంలో కోదండరామస్వామి ఆలయ మహాకుంబాభిషేకం





అనుమసముద్రంపేట,జులై31,ప్రభాతవార్త : ఏఎస్‌పేట మండలంలోని చిన్నబ్బీపురంలో గురువారం జరిగిన కోదండరామస్వామి ఆలయ మహాకుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట లో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామాంజనేయ స్వామి ఆలయ కుంబాభిషేకం , విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం మహద్భాగ్యమన్నారు. రైతులకు వ్యవసాయం సులభతరం చేసి వ్యవసాయ ఖర్చులు తగ్గించాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున సబ్సిడీపై ఆత్మకూరు నియోజకవర్గంలో 10 వ్యవసాయ గ్రూపులకు డ్రోన్ స్ప్రేయర్‌లు మంజూరయ్యాయన్నారు. రెండు లక్షలు రైతులు చెల్లిస్తే 8లక్షల సబ్సిడీతో ప్రభుత్వం 10లక్షల విలువైన డ్రోన్ స్ప్రేయర్‌లను అందిస్తుందని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆగస్ట్ 1న రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా వితంతు పెన్షన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈకార్యక్రమంలో తాళ్ళూరి గిరి నాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, పేట మండల అధ్యక్షుడు అబ్బూరి రమేష్ నాయుడు, రాజవోలు సొసైటీ మాజీ చైర్మెన్ కాటంరెడ్డి నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్‌రెడ్డి, పెద్దబ్బీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరఎడ్డి, ఏఎస్‌పేట సర్పంచ్ షేక్ జిలానీబాషా, టిడిపి నాయకులు ఏలూరి మాల్యాద్రినాయుడు, చల్లా హరికృష్ణారెడ్డి, ఇతర పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మతల్లి ముఖద్వారం ప్రారంభించిన కాకర్ల సురేష్



**కలిగిరి, జూన్31, ప్రభాతవార్త;** కలిగిరి మండలం పోలంపాడు శ్రీ పోలేరమ్మ తల్లి ముఖద్వారంను ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేష్ గురువారం ప్రారంభో త్సవం చేశారు. పోలం పాడుకు చెందిన బొల్లినేని రామానాయుడు, సుబ్బమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్మించిన పోలేరమ్మ తల్లి ముఖద్వారాన్ని కాకర్ల చేతుల మీదుగా ప్రారంభించి అనంతరం శిలా ఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ సాగునీటి అధ్యక్షునికి రు. 20వేలు అందజేసిన బొల్లినేని



కలిగిరి, జూన్31, ప్రభాతవార్త; కలిగిరి మండలం పెద్దకొండూరుకు చెందిన మాజీ సాగునీటి సంఘ అధ్యక్షులు నోటి రమణారెడ్డిని ఆయన స్వగృహంలో గురువారం తెలుగు దేశంపార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాదపడుతున్న రమణారెడ్డి ఆరోగ్యపరిస్తితులు తెలుసుకొని ఆయనకు తన వంతు సహాయంగా రు. 20వేల రూపాయలను అందజేశారు. అనంతరం వివాహ కార్యక్రమాలు కు హాజరైన బొల్లినేని వారికి పెళ్లి శుబాకాంక్షలు తెలిపారు.

## జెడ్పీలో కారుణ్య నియమాకలు



**నెల్లూరు కలెక్టరేట్, జులై 31, ప్రభాతవార్త** జిల్లా ప్రజాపరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యుల కు ఇద్దరికీ ఆఫీస్ సబార్డినేట్లుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జెడ్పీ సీఈవో జే మోహన్ రావు చేతుల మీదుగా ఉత్తర్వులు అంద జేసారు.

**జెడ్పీలో పదోన్నతి..** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యంపరిధిలో పనిచేస్తున్న బి. విజయ్ విడిఓ జిఆర్-1 వేగూరు పంచాయతీ కోవూరు మండలం నుండి మండల ప్రజా పరిషత్ పొదలకూరు నందు పరిపాలన అధికారిగా పదోన్నతి పొందారు. పై పదోన్నతి జడ్పీ చైర్‌పర్సన్ ఆనంఅరుణమ్మ జెడ్పి సీఈవో జై మోహన్‌రావు చేతుల మీదుగా పదోన్నతి ఉత్తర్వులు అందజేసినారు వారికి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య ప్రధాన కార్యదర్శి వి దేవా ప్రసన్నకుమార్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## జెడ్పీలో పదోన్నతులు

**- జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జడ్పీ సీఈవో మోహన్ రావుకు కృతజ్ఞతలు**
**- ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్**
**- జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య**



**నెల్లూరు కలెక్టరేట్, జులై 31, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ రాజ్ ఉద్యోగులు 6 గురికి సీనియర్ సహాయకులుగా ఎదోన్నతి లభించింది పై పదోన్నతి ఉత్తర్వులు జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీ సిఈవో జె మోహన్ రావు చేతుల మీదుగా అందజేసారు. వాటిలో కె వెంకటరమణయ్య టైపిస్ట్ మండల ప్రజా పరిషత్ నెల్లూరు రూరల్ నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం తోటపల్లి గూడూరుకి, సిహెచ్ రామకృష్ణ టైపిస్ట్ మండల ప్రజా పరిషత్ ఏఎస్ పేట నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం కొండాపురం నకు, షేక్ ఇలియాజ్ జూనియర్ సహాయకులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుత్తలూరు నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం సీతారాంపురంనకు, ఎం లీలా మోహన్ జూనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ పెళ్లకూరు నుండి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నెల్లూరు నకు, ఎం సుదర్శన హారతి జూనియర్ సహాయకులు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నెల్లూరు నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం కొడవలూరునకు, వి. దేవ ప్రసన్న కుమార్ జూనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ గూడూరు నుండి మండల ప్రజా పరిషత్ చిల్లకూరునకు సీనియర్ సహాయకులుగా పదో న్నతులు లభించింది. పై పదోన్నతి ఉత్తర్వులుకు సహకరించిన జిల్లా పరిషత్ చైర్మన్ సీఈఓకి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెం చలయ్య, వి. దేవ్ ప్రసన్నకుమార్ కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికా రులు ఎన్వి సుబ్రహ్మణ్యం ఎస్ కే ముజీబ్ ఏ అనిల్ కుమార్, భీమ్ రెడ్డి, ఎస్ కే మా భాష తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో మహారుద్రహోమం

**- హోమం నిర్వహించిన పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు**





**బుచ్చి జులై 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయంలో శ్రావణమాసం పూజలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయంలో మహారుద్రహోమం నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ హోమం,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి గోపూజ చేసి ఆలయంలో ప్రదక్షణలు చేశారు. ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేసిన అనంతరం స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. శ్రావణ మాసంలో మహారుద్రహోమం చేస్తే మంచిదని అందువల్ల ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు పుట్టా సుబ్రమణ్యం నాయుడు తెలిపారు.ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆయన కాంక్షించారు.

## లైబ్రరియన్ రవీంద్రరెడ్డి దంపతులకు ఘన సన్మానం



**సంగం జులై 31 ప్రభాతవార్త** సంగం శాఖా గ్రంధాలయంలో ఘనంగా లైబ్రరియన్ రవీంద్రారెడ్డి పదవీవిరమణ వేడుకలు నిర్వహించారు. లైబ్రరియన్ రవీంద్రరెడ్డి దంపతులను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంధాలయం అదికారులు మాట్లాడుతు రవీంద్రరెడ్డి లైబ్రరియన్‌గా ఎంతో సేవ చేశారని ప్రశంసించారు. ఆయనను చూసి పలువురు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు గ్రంధాలయ అధికారులు పాల్గొన్నారు.

## జాయింట్ ఎల్ పి యం ఆన్ లైన్ సబ్ డివిజన్ దరఖాస్తు గడువు

### 6 నెలలు పొడిగింపు : జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, జులై 31, ప్రభాతవార్త** అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలనే ఉద్దేశంతో జాయింట్ ఎల్ పి యం లను సబ్ డివిజన్ చేసేందుకు దరఖాస్తు గడువును ఈ సంవత్సరం డిశంబర్ 31 వరకు పొడిగించినట్లుగా జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ ద్వారా అందించే ఈ సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. అందువల్ల జిల్లాలోని అవసరమైన రైతులు అందరు ఈ అవకాశాన్ని సద్వి నియోగపరచుకోవలసిందిగా కోరారు.

## 5 వ తేదీన రండిటీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, జులై 31, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిల సాధనకు APGEA రాష్ట్ర అధినాయకత్వం ఉద్యోగ వర్గాల ముందు వినూత్న మార్గాలు ప్రతిపాదించనున్నట్లు ఏపిజిఈఎ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బి సుధాకర రెడ్డి తెలిపారు. జిల్లా ఏపిజిఈఎ కార్యాలయంలో 31.07.25న జరిగిన అత్యవసర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 5 వ తేదీ నాడు రండిటీ తాగుతూ మాట్లాడుకుందాం అనే వినూత్న కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఎస్ చక్రవర్తి ప్రకటించారు. ఉద్యోగుల సమస్యలు అందరికీ తెలిసి నవేనని, అయితే ప్రస్తుత రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ, ఆ సమస్యల పరిష్కారసాధనకు వినూత్న మార్గాల అన్వేషణ తప్పనిసరి అని, పరిష్కార ప్రతిపాదనలో ప్రభుత్వానికి ఉద్యోగులకు ఇరువర్గాలకు ఆమోద యోగ్యం అయేలా ఇరువర్గాలకు మధ్య చక్కని సమన్వయం ఉండేలా ఏపిజిఈఎనూతన ప్రతిపాదనలు చేయనున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగుల అభిప్రాయాలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని తదుపరి మెజారిటీ ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన ప్రతి పాదన రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచనున్నట్లు రాష్ట్ర అధినాయకత్వం భావిస్తూ ఉన్నదని ఏపిజిఈఎ జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు వై రమణారెడ్డి తెలిపారు. ఉద్యోగ వర్గాలతో రండిటీ తాగుతూ మాట్లాడు కుం దాం కార్యక్రమం ఉద్యోగులకు బహుళ ప్రయోజనకరంగా ఉండనున్నట్లు వివరిస్తూ ఉద్యోగులు విశేషంగా పై కార్యక్రమంలో పాల్గొని వారి విలువైన సలహాలు అందజేయాలని ఏపిజిఈఎ జిల్లా శాఖ పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రాంప్రసాద్, సిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు శశి, రూరల్ యూనిట్ తాలూకా అధ్యక్షులు శ్రీనివాసులు,పొదలకూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి,కోవూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ , కోశాధికారి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.